అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు : 04

రహస్య మంతనాలతో రాజీయేనా..

- జగన్ జన్మదిన వేడుకల్లో అంతర్గత విభేదాలుకు తెర - విభేదాలు వద్దు పార్టీ బలోపితమే ముఖ్యం ఉషశ్రీ చరణ్



గోరంట్ల మండల ఒక తోటలో నాయకులతో రాజీ కుదిర్చిన మాజీ మంత్రి ఉషశ్రీ

సోమందేపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీన సోమందేపల్లి లో జగన్ జన్మదిన వేడుకల్లో అంతర్గత విభేదాలతో ముఖ్య నాయకులు వేరువేరుగా కేకులను కట్ చేయడం ఒకరికొకరు దూషించు కోవడం జరిగిన విషయం విధేయతమే మంగళవారం ఒక తోటలో జరిగిన రహస్యం మంతనాలతో రాజీయే నా నాయకుల మధ్య రాజీ చేసిన మాజీ మంత్రి ఉషశ్రీ గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో ఒక తోటలో రహస్యంగా పార్టీ నాయకులందరినీ పిలిపించుకొని జిల్లా ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ జగన్ జన్మదిన వేడుకలులో వెళ్లడైన అంతర్గత విభేదాలపై తదితర మండలనాయకులలో ఉన్న విభేదాలను పూర్తిగా చర్చించి వాటిని పరిష్కరిస్తూ ఇక్కడ వ్యక్తులు ప్రాధాన్యం కాదని పార్టీ బలోపితమే ముఖ్యమని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే అభి మతం గా ఒకలక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు ఏది ఏమైనాను ఈ అంతర్గత విభేదాలకు తెర ముగిసిన లేక మునపటలాగే కొనసాగేనా అన్న సందేహాలను సొంత పార్టీలోనే చర్చనీయాంశంగా మారాయి ఇప్పటి నుండైనా ఇలాంటి విభేదాలు లేకుండా ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తే రాబోయేఎన్నికల్లో వైయస్సార్పార్టీ ఘనవిజ యం సాధిస్తుందని తమ ఆశాభావాలను కూడా వ్యక్తపరుస్తున్నారు విభేదాలను పరిష్కరించి సమర్థవంతమైన పాలన కొనసాగించడానికి సమర్థవంత మైన నాయకత్వా న్ని నెలకొల్ప డానికి పూర్తిస్థా యిలో నియోజకవర్గం ఇంచార్జ్ ఉషశ్రీ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అభి ప్రాయాలను వ్యక్తపరుస్తు న్నారు ఇలానే కొనసాగితే ఇతర పార్టీలకు అవకాశం ఇచ్చిన వారం అవుతామని తెలియజేసు కుంటున్నారు అయితే ఈరోజు జరిగిన రహస్య మంతనాలు విఫలంకాకుండా సఫలమై వీటన్నిటికీ తెరపడి గ్రామ,వార్డ్, స్థాయిలోఉన్న కార్యకర్తలను గుర్తించి కమిటీలను వేయాలని కష్టపడే ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పించాలని పలువురు అభిప్రా యపడుతున్నారు ఏదిఏమైనా కొద్దికాలం జరిగితే గనక వీటన్నిటికీ తెరపడిందా అనే అభిప్రాయాలు వ్యక్తమైతాయని వేచిచూడాల్సిన అవసరం ఎంతై నాఉంది ఈసందర్భంగా మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, జడ్పిటిసి డిసి అశోక్, మండల కన్వీనర్ గజేంద్ర, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి,మాజీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసు లు, పట్టణ ఉపాధ్యక్షులు ఘట్టా మంజునాథ్, సర్పంచ్ క్రిష్టప్ప, సర్పంచ్ అంజి నాయక్, సర్పంచ్ భాష, లక్ష్మీనరసప్ప, ఆదినారా యణ రెడ్డి, నరసింహమూర్తి, లక్ష్మిరెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, రవీందర్ రెడ్డి, ఉపేంద్ర యాదవ్,సాయిరాం, దేవాంగం శివ, రఫిక్, తదితర మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఏకకాలంలో సబ్‌రిజిస్ట్రార్, మరో వ్యక్తి ఇళ్లల్లో ఏసిబి సోదాలు

- తెల్లవారుజామునే సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, మరో వ్యక్తి ఏసిబి అదుపులోకి - బ్యాంకు పాసుపుస్తకాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం

సోదాలు నిర్వహిస్తున్న ఏసిబి అధికారులు

చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల క్రితం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువైందని ముఖ్యమంత్రి పేషీకి ఫిర్యాదులు వెళ్లడంతో ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి అధికారులు పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సోదాల్లో అప్పుడు కార్యాలయంలో పట్టుబడిన అధికారులతో పాటు సబ్‌రిజిస్ట్రార్లకు సంబంధీకులైన వ్యక్తులు జరిపిన ఫోన్‌పే లావాదేవీలపై అనధికార చెల్లింపులు అంటూ ఏసిబి అధికారులు గుర్తించి విచారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అప్పటి సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్‌రిజి స్ట్రార్‌గా వున్న ప్రసాద్‌బాబును అనంతపురంలోని తన ఇంటిలో మంగళవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకోగా అతని మద్దతుగా ఆరోపణ లు ఎదుర్కొంటున్న చిలమత్తూరుకు చెందిన ఓ వ్యక్తిని తన ఇంటిలోనే అదుపులోకి తీసుకుని అనధికార విచారించారు. దాదాపు ఏడు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా అటు సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంటిలో ఇటు ప్రైవేటు వ్యక్తి ఇంటిలో వేర్వేరుగా ఏసిబి అధికారులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అదనపు ఆదాయానికి మించి ఆస్తులు వున్నాయా లేదా అన్న విషయాలపై ఇళ్లల్లో వున్న దస్త్రాలను పరిశీలించారు. సబ్‌రిజిస్ట్రార్‌కు మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించిన ఏసిబి అధికారులు ఆ వ్యక్తి కుటుంబసభ్యులకు చెందిన బ్యాంకు పాసుపుస్తకాలను, బాధితుని ఫోన్‌ను మరింత విచారణకై ఏసిబి అధికారులు వెంట తీసుకెళ్లారు. ప్రైవేటు వ్యక్తి ఇంటిలో ఏసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు ఏవైనా వుంటే బహిరంగంగా ఏసిబి అధికారులు తెలిపేవారు. కాగా అలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతోనే పాసుపుస్తకాలు, ఫోన్‌ను వెంట తీసుకెళ్లారని ఇక్కడ అర్థమవుతోంది. రాష్ట్ర చరిత్రలో అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించే ఏసిబి అధికారులు తాజాగా మద్దతుగా వున్న వ్యక్తి ఇంటిపై సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. ఈ సోదాల్లో ఏసిబి ఇన్‌స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో కేసు నమోదైందా లేదా అన్నది ఏసిబి అధికారుల నుండే తెలియాల్సి ఉంది.

ఆర్డీవో గారూ..! ఆవేదన ఆలకించినట్లేనా..?

- తమ సమస్యలు పూర్తిగా పరిశీలించలేదంటున్న బాధితులు

- ఆర్డీవో క్షేత్ర పర్యటనపై ఫిర్యాదుదారుల అసంతృప్తి - పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణకు వచ్చిన ఆర్డీవో

వేములపాడులో ఎస్సీల మొర వింటున్న ఆర్డీవో శ్రీనివాస్ , సావిత్రమ్మ వాదనను వింటున్న రెవెన్యూ అధికారులు

ఆర్డీవో వస్తారని ఎదురుచూపులే మిగిలాయంటున్న కుందనకోట బాధితులు

సి.లక్షుంపల్లిలో సమస్యలపై అధికారులు ఆసక్తి చూపలేదంటున్న ఎస్సీలు →

యాడికి(తాడిపత్రి), డిసెంబరు 23, ప్రభాతవార్త:

ప్రజల సంతృప్తే కొలమానంగా పనిచేయాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఓ మొక్కుబడి తంతుగా మారిందని బాధితులు వాపోతున్నారు. ప్రజా సమస్యల పట్ల అనుసరణ విధానాల్లో లోపాలు(ప్రొసీజర్ ల్యాప్స్), ఫిర్యాదుదారులతో ప్రవర్తించే తీరులో లోపాల(బిహేవియర్ ల్యాప్స్) ను ప్రామాణికంగా తీసుకొని సీఎంవో అధికారుల పర్యవేక్షణలో నిరంతర నిఘా పనిచేస్తోందని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మెరుగు పడటంలేదు. యాడికిమండల పరిధిలోని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పలువురు బాధి తులు ఎదుర్కొంటున్నసమస్యలను గత సోమవా రం యాడికి మండల దళిత సంఘాల నాయకులు జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోయారు. మండల పరిధిలోని వేములపాడు, లక్షుంపల్లి, కుందనకోట తదితర గ్రామాల్లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు భూ సమస్యలు, స్మశానవాటిక సమస్యలతో సతమతమవుతున్నారని, స్థానిక అధికారులు వారి సమస్యల పట్ల చిన్నచూపు చూస్తున్నారని గత పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుచేసిన విషయం విదితమే. వీటిపై స్పందించిన జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనకు గుంతకల్లుఆర్డీవో శ్రీనివాస్ మంగళవా రం యాడికి మండలానికి వచ్చారు. వేములపాడు గ్రామానికి చెందిన ఉల్లికంటి నారాయణ చేసిన పీజీఆర్ఎస్ ఫిర్యాదు మేరకు సర్వే నంబరు 140లోని 6.90 ఎకరాల భూమిని ఆయన తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డితో కలసి పరిశీలించారు. తాము ఏళ్లతరబడి సాగు చేసుకుంటున్న భూమికి అడ్డుతగులుతున్నారని యాడికి ఎమ్మార్వోకు విన్నవించినా ప్రయోజనం లేదని కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో శ్రీనివాస్ క్షేత్రస్థాయి విచారణకు వచ్చారు. సరిహద్దుదారులతో వాంగ్మూలం తీసుకొని, ఫిర్యాదుదారులతో ఉన్న ఆధారాలను తీసుకొని వారి వాంగ్మూలం కూడా నమోదు చేసుకోవాలని ఆర్డీవో స్థానిక అధికారులను ఆదేశించారు. తాను జేసీబీతో పొలం చదును చేసుకున్నప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పలేదని, ఉల్లికంటి కుళ్లాయప్ప కుటుంబ సభ్యులతో అగ్రిమెంట్ చేసుకొని నగదు చెల్లించినట్లు రాసుకున్న పత్రాలను సావిత్రమ్మ ఆర్డీవోకుచూపిస్తూ నగదుతీసుకొని ధర్నా చేయడం న్యాయమేనా అనడంతో భూమి సొంతమైనప్పుడు వారికి ఎందుకు డబ్బుచెల్లించారని ఆయన ప్రశ్నిం చారు. జేసీబీని అడ్డుకున్నామని, మా అందరి సంతకాలు అందులో లేవని ఫిర్యాదుదారులు వాదించారు. కొందరు సరిహద్దుదారులు సదరు భూమి ఉల్లికంటి కుళ్లాయప్ప కుటుంబ సభ్యులే సాగు చేసుకుంటున్నారని అధికారుల ఎదుటే తెలిపారు. ఫిర్యాదుదారులతో వాంగ్మూలం తీసుకొని నివేదిక తయారు చేయాలని తహసీల్దార్‌ను ఆర్డీవో ఆదేశించి అక్కడి నుంచి సి.లక్షుంపల్లికి తరలి వెళ్లారు. అక్కడి ఎస్సీలు తమకు సంబంధించిన స్మశానవాటిక సమస్యను, దానికి చెందిన దారి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో కోరడం జరిగింది.అయి తే ఆర్డీవో క్షేత్రస్థాయిలో స్మశానవాటిక దారి సమస్యను మాత్రమే పరిశీలించి, స్మశానవాటిక వద్దకు రాకపోవడం పట్ల బాధితులు అసంతృప్తి వ్యక్తంచేశారు. స్మశానవాటికలో వాస్తవ పరిస్థితులను, స్మశానవాటికపట్ల రెవెన్యూ, పంచా యతీ అధికారులతీరును ప్రత్యక్షంగా వివరిద్దా మనుకుంటే ఆర్డీవో అవకాశం ఇవ్వకుండా వెనుదిరి గిపోవడంపట్ల తాముమరోసారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని దళిత సంఘాల నాయకులు కంబగిరి రాముడు, నాగరాజు, కిషోర్‌లు పేర్కొ న్నారు.

ఇక మండలంలోని కుందనకోట పరిధిలోని సర్వే నం.214లోని 5.65 ఎకరాల భూమి విషయంలో నెలకొన్న సందిగ్ధతను పరిశీలించి ఉన్న ఆధారాల మేరకు నారాయణమ్మ పేరును రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలంటూ ఆమె తరపున దళిత నాయకులు గత సోమవారం జిల్లా పీజీఆర్ఎస్‌లో కోరడం జరిగింది. ఈ సమస్యను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఆర్డీవో, తహసీల్దార్‌లు వస్తారని బాధితులు, ఫిర్యాదుదారులు, గ్రామ రెవెన్యూ అధికారులు గంటల తరబడి మంగళవారం ఎదురు చూశారు. కానీ ఎంతకూ రాకపోవడంతో పీజీఆర్ఎస్ వినతుల పట్ల రెవెన్యూ అధికారులకు గల చిత్తశుద్ధిని విమర్శించుకుంటూ బాధితులు, దళిత నాయకులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 8వ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలు

- జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్

8వ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలు కార్యక్రమంలోని దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం 2025ను అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానవన అధికారి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పచ్చ ప్రేమ్ చంద్, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ డాక్టర్ వై.వి.మల్లారెడ్డి, సామాజిక కార్యకర్త మిగతా 3 లో....

పీఏబీఆర్ వర్సెస్ గొల్లపల్లి ప్రాజెక్టు

- టిడిపి, వైసిపి సభ్యుల వాగ్వాదం - రూ.92.50 కోట్ల కు ఎక్సెస్ టెండర్

- అభ్యంతరం వ్యక్తం చేసిన వైసిపి - అభివృద్ధికి అడ్డుపడవద్దన్న చైర్మన్

అభివృద్ధి పనులపై వివరిస్తున్న చైర్మన్ రమేష్ కుమార్

హిందూపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీలో ఇటీవల ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.92.50 కోట్ల అభివృద్ధి పనులకు దాదాపు 5 శాతం ఎక్సెస్ టెండర్ వేసిన కాంట్రాక్టర్ కు ఎందుకు వర్కులు కేటాయించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్మన్ డి.ఇ. రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. అజెండాలోని రెండవ అంశంలో ఈ విషయాన్ని పొందుపరిచారు. వైసిపి విపక్ష నేత ఆసిఫ్ తో పాటు వైస్ చైర్మన్ లు జబీవుల్లా, బలరాం రెడ్డి, రోషన్ అలీ తదితరులు మాట్లాడారు. అదనంగా టెండర్ కోడ్ చేసిన వారికి వర్క్ ఇచ్చినందున దాదాపు నాలుగు కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులకు నష్టం వాటిలిందని ఇదే డబ్బులతో హిందూపురం పట్టణం మరింత అభివృద్ధి చేయవచ్చు కదా అని అన్నారు. దీనిపై చైర్మన్ తో పాటు కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ పనుల కోసం మొదటిసారి టెండర్ పిలువగా ఎవరు రానందున రెండోసారి టెండర్ను పిలిచి ఇవ్వడం జరిగిందని చెప్పారు. నిబంధనల ప్రకారమే జరిగిందని చెప్పారు. గత వైసిపి పాలనలో మున్సిపల్ వర్కులు అదనంగా టెండర్ వేసిన వారికి ఇవ్వలేదా అని చైర్మన్ రమేష్ వైసీపీ సభ్యులను నిలదీశారు. అభివృద్ధి పనులకు అడ్డుపడరాదని కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని సూచించారు. రైసింగ్ హిందూపురం పేరుతో ఎమ్మెల్యే బాలకృష్ణ రానున్న ఆరు నెలల లోపు 92.5 0 కోట్ల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారని కమిషనర్ వివరించారు. అంతేకాకుండా అదనంగా 15 కోట్ల రూపాయలతో పట్టణంలో ఎత్తైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మెరుగైన విద్యుత్ సరఫరా, అదేవిధంగా మిగిలిన నిధులను రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం పీఏబీఆర్ పథకం వర్సెస్ గొల్లపల్లి ప్రాజెక్ట్ నీటి సరఫరా పథకం పై వాడి వేడి చర్చ జరిగింది. పీఏబీఆర్ పథకం ఏషియాలోనే అతి పొడవైన పైప్ లైన్ ద్వారా హిందూపురానికి ఆనాటి సీఎం వైయస్సార్ అందించారని వైసీపీ సభ్యులు చెప్పగా నిర్వహణ వైఫల్యం వల్ల నేటి సరఫరా సరిగా జరగనందున ఎమ్మెల్యే బాలయ్య కృషితో పట్టణానికి గొల్లపల్లి ప్రాజెక్టు ద్వారా నీరు రావడంతో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా పరిష్కారమైందని చైర్మన్, కమిషనర్ స్పష్టం చేశారు. పిఏబిఆర్ కు నీటి కేటాయింపులు లేవని అయితే గొల్లపల్లి ప్రాజెక్టుకు 0.5 టిఎంసిలు కేటాయింపు ఉందని కమిషనర్ వివరించారు. దీన్ని కౌంటర్ గా వైసిపి ఆసిఫ్ మాట్లాడుతూ శ్రీశైలం డ్యాం నుంచి రెగ్యులర్ అలాట్మెంట్ లేదని కేవలం డ్యాం నిండినప్పుడు బ్యాక్ వాటర్ ఆధారంగానే జీడిపల్లి, గొల్లపల్లి ప్రాజెక్టులకు నీరు వస్తాయి అన్న విషయం గ్రహించాలని గుర్తు చేశారు. గొల్లపల్లి, పీఏబీఆర్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ సభ్యులతో టిడిపి సభ్యులు రాఘవేంద్ర, సతీష్ తీవ్ర వాగ్వాదానికి దిగారు.

కొత్తచెరువులో మెగా జాబ్ మేళా !..

- సత్యసాయి జిల్లాలో ఉద్యోగ అవకాశాలకు కొదవలేదు : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్..

- ఉద్యోగం ప్రతి మనిషికి గౌరవాన్ని అందిస్తుంది.. జిల్లా ఎస్పి సతీష్ బాబు

- కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

- 25 కంపెనీలతో 1200 ఉద్యోగాలు.. - జాబ్ మేళాకు తరలివచ్చిన వేలాది మంది యువత..

మెగా జాబ్ మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ , ఎస్పీ సతీష్ బాబు , సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, డిసెంబర్ 23 : ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో.. కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీశివసాయి డిగ్రీకళాశాలలో మంగళవారం నిర్వ హించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ బాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు జిల్లావ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడు తూ... శ్రీసత్యసాయి జిల్లాలో ఉద్యోగ అవకాశా లకు కొదవ లేదనితెలిపారు. జిల్లాలో మంచి నైపు ణ్యం కలిగిన యువత ఉన్నారని, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైతో పాటు విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారిని ఆదర్శంగా తీసుకుని స్థానిక యువత కూడా ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 3000 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామ ని తెలిపారు. ఉద్యోగాలు పొందిన యువత సమాజాభివృద్ధికి, దేశాభ్యున్నతికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ... యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉద్యోగంఅనే మంచిబాటను ఎంచుకో వాలని సూచించారు. ఉద్యోగం ప్రతి మనిషికి గౌరవాన్ని అందిస్తుందని అన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగం ఉంటేనే సమాజంలో తగిన గౌరవం లభిస్తుందని, ఉద్యోగ సాధనే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. సత్యసాయిజిల్లాలో ప్రతినియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళాలు నిర్వహించి నిరు ద్యోగులకు ఉద్యోగఅవకాశాలుకల్పిస్తామని వెల్లడిం చారు. ఈమెగా జాబ్ మేళా ద్వారా 25 కంపెనీల సహకారంతో 1200 మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉద్యోగం సాధించాలనే తపన, పట్టుదల ప్రతి యువతలో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అదే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున గత వారంలో ఇండియాస్కిల్ కాంపిటీషన్స్ లో ఆటో బాడీ రిపేర్ ట్రేడ్ లో జిల్లా లో గోల్డ్ మెడల్ సాధించిన సాయి కుమార్ గారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి హరికృష్ణ, సీడ్ యాప్ జేడీఎం సూర్యనారాయణ, శ్రీ శివ సాయి కళాశాల డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ గడపర్తి. ఆది శేషప్ప గారు, కళాశాల ప్రిన్సిపాల్ కావ్య వేణు గోపాల్, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఓలిపి శ్రీనివాసులు కన్వీనర్ రామకృష్ణ, పలు కంపెనీల ప్రతినిధులు, యువతి యువకులు పాల్గొన్నారు.

చేనేత కులాల ఐక్యతను చాటుకుందాం

రేపు ఐక్యవేదిక ఏర్పాటుకు దేవాంగ భవన్ కు తరలిరండి

చేనేత ఐక్యవేదిక సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో చేనేత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేతన్న చేనేత విగ్రహ ఏర్పాటుకు కృషి చేద్దామని అనంతపురం చేనేత కులాలు ప్రకటించాయి. మంగళవా రం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా చేనేత కులాల జిల్లా నేతలు మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కులాలలో ఐక్యత,అభివృద్ధి కోసం అనంతపురం జిల్లా ఐక్యవేదిక కమిటీని ఏర్పాటు చేసుకుని, నేతన్న చేనేత విగ్రహాన్ని ఏర్పాటుకు కమిటీ ఈనెల 25న, మొదటి రోడ్డు,దేవాంగ భవనం లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు .ఈ సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని చేనేత కులాల నాయకులు, ప్రముఖులు, చేనేత కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక రాబోయే రోజుల్లో నేతన్న కష్టాలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఉపాధి చూపుతున్న రంగం చేనేత రంగం ఈ రంగంలో పని చేస్తున్న చేనేత కళాకారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవన విధానంలో అభివృద్ధి కొరకు కృషి మిగతా 3 లో....

సూగూరు ఆలయం హుండీ లెక్కింపు

నాలుగు నెలలకు రూ. 1,61,240

హిందూపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

హుండీ లెక్కింపు దృశ్యం

పట్టణంలో ప్రసిద్ధి చెందిన సూగూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దేవాలయం పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్, దేవదాయ శాఖ ఈవో రాజు పర్యవేక్షణలో జరిగింది . నాలుగు నెలలకు గాను 1,61,240 రూపాయలు హుండీ ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ

డి.హిరెహాళ్ డిసెంబరు 23 ప్రభాతవార్త

అమ్మవారి పూజల్లో ఎంపీపీ పవిత్ర దంపతులు

డి.హిరెహాళ్ మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎం.పవిత్ర దంపతులు గ్రామ దేవత సుగ్లమ్మ, అయ్యప్పస్వాముల ఇరుముడి పూజల్లో పాల్గొని పూజలు చేయించారు. మంగళవారం డి. హిరెహాళ్ మండలం హెచ్. సిద్ధాపురం గ్రామంలో ఆమె తన సలహాదారులు, బిజెపి నాయకుడు వన్నూరుస్వామి, మిత్రులతో కలిసి పూజలో పాల్గొని గ్రామదేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గ్రామంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన ఇరుముడి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వాములకు ఇరుముడి పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నా రు. ఈ పూజా కార్యక్రమాల్లో వన్నూరుస్వామి వెంకటేష్, గవియప్ప, ప్రకాష్, శంకర్ బాబ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల ఇరుముడి ప్రజల్లో పాల్గొన్న ఎంపీపీ దంపతులు

వంద శాతం ప్రగతి సాధించాలి

వెలుగు ప్రత్యేక అధికారి గంగాధర్

మాట్లాడుతున్న గంగాధర్

రాయదుర్గం డిసెంబర్ 23 ప్రభాతవార్త

వెలుగు సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలలో లబ్ధిదారులకు అందించే విధంగా వంద శాతం ప్రగతి సాధించాలని వెలుగు సంస్థ ప్రత్యేక అధికారి సిబ్బందికి సూచించారు మంగళవారం రాయదుర్గం పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు రాయదుర్గం నియోజకవర్గం ఐదు మండలాల సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం కేవలం 3 నెలలు వ్యవధి మిగిలి ఉందని.వివిధ అంశాలు యందు ఒక ప్రణాళిక ప్రకారం అన్ని అంశాల యందు 100 ప్రగతి సాధించాలని గంగాధర్ సిబ్బందిని సూచించారు ఈ సమావేశంలో దీంతోపాటు వివిధ అంశాలపై చర్చించడం స్త్రీ నిధి రుణాలు మరియు రికవరీ బ్యాంకు లింకేజ్ మరియు రికవరీ ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంస్థాగత నిర్మాణం (ఱతీ జెండర్ /ఆరోగ్య విషయాలు రైతు సంఘాల బలోపేతం అజీవిక రిజెస్టర్ (లక్ పతి దీదీ) లైవ్ స్టాక్ గ్రౌండింగ్ మరియు ఇన్సూరెన్స్ చేయించడం శిలీనీలిని / శిలీనిబిశి .సీడ్ కాపిటల్ నీశిబి రికవరీ మరియు పుస్తక నిర్వహణ, మిల్లెట్స్ మే శ.నీశివీ కు కావలసిన సర్టిఫికెట్లు / లైసెన్స్ అంశాలకు చర్చించి మండలాల ప్రగతిని సాధించాలని తెలియజేయడం జరిగింది ఈ సమావేశం నకు దీశిలీ గంగాధర్, 5 మండలాల తిశిలీ లు, గోవిందప్ప, ఆంజనేయలు, గంగన్న, నారాయణ స్వామి, రామకృష్ణ, మరియు లిది లు, దిది లు పాల్గొన్నారు.

కేసులను సకాలంలో పరిశీలించండి - డి.ఎస్.పి రవిబాబు

కనేకల్లు డిసెంబర్ 23 ప్రభాతవార్త

పోలీసు స్టేషన్‌ని తనకీ నిర్వహించిన డిఎస్పి రవిబాబు

కనేకల్లు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ని కళ్యాణదుర్గం డీఎస్పీ పి రవిబాబు మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్ఐఆర్ లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రతవంటి అంశాలను డిఎస్పీ గారు ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచివచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదుచేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయంజరిగేలా చర్యలు తీసుకోవాల ని డీఎస్పీ అధికారులకుసూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లా డిన డీఎస్పీ విధులనిర్వహణలో నిబద్ధత,క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించా లని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కణేకల్ ఎస్సై నాగ మధు, ట్రైనీ ఎస్సై నారాయణ రెడ్డి మరియు కనేకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

బెలుగుప్ప, డిసెంబర్ 23 ప్రభాతవార్త

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రైనింగ్ ఎస్సై జి.మహేష్

బెలుగుప్ప మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో, బ్యాంకుల్లో, ఆసుపత్రుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏఎఫ్ ఎకాలజీ ఎండిటి భవాని ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండ ర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2026 సంవత్సరంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై జి.మహేష్, బొమ్మన్న, ఆదినారాయణ, వన్నూరుస్వామి, బొచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలు మాస్టర్ ప్లాన్ సరిచేయండి

కమిషనర్ కు విన్నవించిన ప్రజలు

హిందూపురం టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న డిసి రఘు తదితరులు

మున్సిపాలిటీ పరిధి లోని ముదిరెడ్డివల్లి చౌడేశ్వరి కళ్యాణ మండపం పక్కన రోడ్డు విస్తరణ విషయంలో అడ్డగోలుగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సరిచేయాలని ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు విన్నవించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జునకు ఈమేరకు డిసి రఘునాథ్ తదితరులు వినతి పత్రం అందజేశారు. చౌడేశ్వరి కళ్యాణమండపం వైపు నుంచి చౌడేశ్వరి కాలనీ మీదుగా కోట్నూర్ రోడ్డుకు లింక్‌చేసే మాస్టర్‌ప్లాన్‌ను ప్రస్తుతమున్న రోడ్డుని విస్తరించే లాగా కాకుండా ఇండ్ల మీదుగా 60అడుగులరోడ్డు వెళ్లేలా ఏమాత్రం అవగాహన లేని వారు మాస్టర్ ప్లాన్ స్కెచ్ వేశారని వారు గుర్తు చేశారు. ఇది చేయాలంటే అక్కడ ఇదివరకే నివసిస్తున్న పదులసంఖ్యలో నివాసితులు ఇండ్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. బ్యాంకులో లక్షలాది రూపాయలు అప్పుచేసి ఇండ్ల నిర్మించుకున్నామని ఇప్పుడు ఇండ్లను మధ్యలో పగలగొట్టి రోడ్డు వేయాలని అస్తవ్యస్తంగా స్కెచ్ వేయడంతో తమకు ఆత్మహత్య స్థానిక నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న 20 అడుగుల రోడ్డును విస్తరించేలా చర్యలు తీసుకుంటే తమ ఇండ్లలో కొంత భాగాన్ని అదేవిధంగా స్థలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వారు కమిషనర్ కు వివరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఫిర్యాదును పంపిస్తామని వారికి కమిషనర్ హామీ ఇచ్చారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కరెంటోళ్ల జనబాట

- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని గ్రామాల పట్టణాలలో విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన కరెంటోళ్ల జనాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన అంతరాయం లేకుండా విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ప్రజల వద్దకు వెళుతున్నట్లు తెలిపారు ఆయా గ్రామాలలో వాలిపోయిన విద్యుత్ స్తంభాల గుర్తించి సరి చేయడం జరుగుతుందన్నారు తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం పాఠశాలలు అంగన్వాడి ప్రాంగణాల పైన ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు అలాగే రూఫ్ ఆఫ్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం మరియు స్మార్ట్ మీటర్ల పై అవగాహన కల్పించడం ప్రతి సోమవారం 8:30 నుంచి 9:30 సమయం వరకు డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు విద్యుత్ సమస్యల టోల్ ఫ్రీ నెంబర్ 1912లేదా వాట్సాప్‌నంబర్ 9133331912కు సమస్యలను తెలియపరచాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రతిమంగళ శుక్రవారంలో నిర్దేశిత గ్రామాలు పట్టణ వార్డులను పరిశీలించడం జరుగుతుందన్నారు ప్రజలందరూ సహకరించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త



దాత శ్రీనివాసులు

పట్టణంలోని పరిగి బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కోసం న్యూ హస్నాబాద్ చెందిన దాత శ్రీనివాసులు 200 బస్తాల సిమెంటును విరాళం అందజేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం పనులు జోరుగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో దాత శ్రీనివాసులు ముందుకు రావడంపై ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎర్రగుడి గ్రామంలో ఊరి దేవర

బెలుగుప్ప, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అమ్మవార్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

బెలుగుప్ప మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఊరిదేవర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లు శ్రీమారమ్మ, శ్రీ దేవతి వార్లను శోభాయ మానంగా అలంకరించారు. వీరికి గణపతిపూజ, గంగ పూజ, నవగ్రహ ఆరాధన, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని పుర వీధుల గుండా ఊరేగించారు. అమ్మవారిని ఊరి ముందు నేటి బాణపు కుండలతో మహిళలు కళిశాలను తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలోపాల్గొని పూజలు నిర్వహించి వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలు, ఆలయ పూజారి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళశాలతో మహిళల ఊరేగింపు

ఎంపీ బీకే పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య

పెనుకొండ డిసెంబర్ 23 (ప్రభాతవార్త)

ఎంపీ బీకే పార్థసారథికి కృతజ్ఞతలు తెలుపుతున్న హనుమయ్య.

విందావ్యం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి నూతన ప్రధాన కార్యదర్శి హనుమయ్య కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అనంతపురం పట్టణంలోని ఎంపీ బి కే పార్థసారథి నివాసంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వహించండి

రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హోంగార్డ్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పరేడ్ ను ఉద్దేశించి మాట్లాడుతున్న రాయలసీమ రీజియన్ ఇంచార్జ్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్

పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని హోంగార్డు మంగళవారం పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హోంగార్డ్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసు కుంటూ ఉండాలని, హోంగార్డ్‌ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్న వేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు.

పరేడ్ నందు హోంగార్డులకు సూచనలిస్తున్న మహేష్ కుమార్

అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జీ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐకి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం దర్బార్ నిర్వహించి హోంగార్డుల సమస్యలు, తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ దృష్టికి తీసికెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఆర్ ఐ లు మహేష్, వలి, హోంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు , హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీలో గాంధీ పేరు తొలగింపుపై బండ్లపల్లిలో నిరసనలు

-ఆనాటి శిలాఫలకం వద్ద కాంగ్రెస్ అగ్ర నేతల నిరసనలు

-ఆందోళనలో పాల్గొన్న మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, పార్టీ రాష్ట్ర నేత కేటి శ్రీధర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరసింహులు

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు

భారత దేశవ్యాప్తంగా రైతుల వలసల నివారణ కోసం ఆనాటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఆనాడు ప్రారంభించిన పల్లెలో ఆ శిలాఫలకాల వద్ద సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత కేటీ శ్రీధర్, పెనుకొండ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు తదితరులు ఆధ్వర్యంలో మంగళవారం బండ్లపల్లి గ్రామం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరుని కొనసాగించాలని, కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2న యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రఘువీరారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో చట్టం ద్వారా రూపొందింపబడిన ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఏఐసిసి మెంబర్ కెటి శ్రీధర్, అనంతపురం డిసిసి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కోటా సత్యం పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు, ధర్మవరం ఇన్‌చార్జ్ నరేష్, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ రాంభూపాల్‌రెడ్డి, శింగనమల ఇన్‌చార్జ్ శంకర్ దాదాగాంధీ, హిందూపురం నాగరాజు, పెనుకొండ కాంగ్రెస్ నాయకులు రుద్దం వెంకటరామిరెడ్డి, పరిగి మండల కన్వీనర్ ఈశ్వర్, సోమందేపల్లి, మండల కన్వీనర్ గంగాధర్, పెనుకొండ మండల కన్వీనర్ నరహరి, పెనుకొండ పట్టణ కన్వీనర్ గోవిందప్ప, రాగిమేకలపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

కనుకూరు లో విద్యుత్ సమస్యల పై జనబాట

శెట్టూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త



రైతులతో మమేకమైన విద్యుత్ అధికారులు

మండల పరిధిలోని విద్యుత్ సమస్యలపై జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనుకూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ప్రజలతో కలసి విద్యుత్ ప్రధాన సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారాలకు కూడాకృషి చేస్తామన్నారు. అలాగే విద్యుత్ అవసరాలను కూడా ఆ గ్రామరైతులను అడిగి తెలుసుకున్నారు. అయితే విద్యుత్ సమస్యలను తీర్చడానికి జనబాట ఒక మంచి వేదిక కానుందని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం, జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోని విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్స్పెక్టర్ వెంకటపతి,విద్యుత్ సిబ్బంది, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ సూర్య నాగిరెడ్డి

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ సూర్య నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో వినియోగదారులు వివేకవంతంగా నడుచుకొంటూ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేషయ్య, రాధాకృష్ణ, శ్యామ్, సౌకత్ అలి, ఈశ్వర్ రెడ్డి, గణేష్ రావు, లీలావతి ,గోపి, వెంకటేష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో పచ్చని చెట్లు నరికివేత

- అక్రమంగా కలప రవాణా

- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖల అధికారులు

వజ్రకరూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త

రహదారి పక్కన ఉన్న చెట్లను తొలగిస్తున్న దృశ్యం

తరలించడానికి సిద్ధంగా ఉంచిన కలప

గ్రామాలలో నాణ్యమైన విద్యుత్తును అందించడం కోసం విద్యుత్ కంపెనీలో ఏర్పడే నష్టాలను తగ్గించడం కోసం మౌలిక సదుపాయాలను కల్పించి అప్డేట్ చేస్తూ ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామాలకు నూతనంగా విద్యుత్తు లైను ఏర్పాటు అందులో భాగంగా మండలంలోని రాగులపాడు గురుకుల పాఠశాల నుండి పీసీ ప్యాపిలి గ్రామం వరకు ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని సంవత్సరాల తరబడి రహదారులు ప్రక్కన ఉన్న వేప, చింత, సుబాబుల్ చెట్లతో పాటు మరికొన్నింటిని ఇష్ట రాజ్యాంగ నరికి వేస్తున్నారు. చెట్లను నరకడం ద్వారా వచ్చిన కలపను అక్రమంగా తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టవలసిన అధికారులు చోద్యం చూస్తూ మిన్న కుండి పోతున్నారు. విద్యుత్ లైన్ల ఏర్పాటులో చెట్లు అడ్డు వచ్చినప్పుడు విద్యుత్ శాఖ ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు తెలియజేసి వారి అనుమతులు ఇచ్చిన అనంతరం చెట్లను తొలగించాల్సి ఉంటుంది. తొలగింపులో భాగంగా కలప ను సేకరించి,వేలంపాట నిర్వహించి వాటిని అమ్మవలసి ఉంటుంది ఉంటుంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. క్షేత్రస్థాయిలో ఇవి ఏవి జరగడం లేదు. ఇష్టారాజ్యంగా చెట్లను నరుకుతూ కలపనున అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

ఐసీడిఎస్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

కంబదూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కార్యాలయ ఆవరణంలో చెట్లు నాటుతున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు మండల కేంద్రంలోని ఐసీడిఎస్ కార్యాలయంలో మంగళవారం సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కార్యాలయ ఆవరణంలో చెట్లు నాటి నీరు పోశారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, సుశీలమ్మ ,భారతి, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు మంజూరుకై వినితి

డి.హిరెహాళ్ డిసెంబరు 23 ప్రభాతవార్త

రాయదుర్గం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ప్రభుత్వ ఉన్నతాధికారికి విన్నవించారు. మంగళవారం రీజనల్ కార్యాలయం కడపలో నిర్వహించిన చైర్మన్ల అవగాహన సదస్సులో పాల్గొన్న రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈ మేరకు ఉన్నతాధికారులను కోరారు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ యార్డులో అమలుచేస్తున్న అభివృద్ధికార్యక్రమాలను రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు వివరించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని, అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ రీజియన్ వ్యవసాయ మార్కెట్ కమిటీల అవగాహన సదస్సు..

అవగాహన సదస్సులో పాల్గొన్న దృశ్యం

కొత్తచెరువు డిసెంబర్ 23 ప్రభాత వార్త

రాయలసీమ జోనల్లో ఉన్న అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్లతో కడప మార్కెట్ యార్డ్ నందు జేడీ రామాంజనేయులు అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్ శ్రీమతి విజయ సునీత విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చైర్మన్ ల యొక్క విధి విధానాలు, రైతులకు చేయవలసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పూల శివప్రసాద్ మాట్లాడుతూ నియోజవర్గంలోని మార్కెట్ యార్డ్ ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ డెవలప్మెంట్ వర్కుల ఆవశ్యకతను వివరించారు వీలైనంత త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన పంట గా ఉన్న వేరుశనగ నష్టాల బాట పడుతూ భవిష్యత్తులో వేరుశనగ కనుమరుగ అవుతోందని, ఆందోళన చెందుతున్నారు ప్రస్తుతం మొక్కజొన్న రైతులు పంట కొనడానికి ఎవరు లేక మద్దతు ధర కన్నా తక్కువగా పంట పోతుంది కావున ప్రభుత్వం వెంటనే మొక్కజొన్నని ప్రొక్యూర్ మెంట్ కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న

ఘనంగా గణిత దినోత్సవం

గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి.వి. మునిస్వామి (ఆర్‌డిటి ప్రొఫెసర్ ఎస్‌వి యూనివర్సిటీ తిరుపతి) పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు హార్డీ రామానుజన్ సంఖ్య అయిన 1729 ప్రాముఖ్య తను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ప్రశ్నా వినోదం పోటీని నిర్వహించారు. పోటీలలో విద్యార్థులు తమ మేధాశక్తిని కనబరిచారు. అలాగే విద్యార్థులందరూ ప్రాజెక్టులు చేసుకొని వచ్చి చక్కగా వివరించారు. ప్రాబబులిటీ, అప్లికేషన్ ఆఫ్ ట్రిగ్నోమర్టీ, ఫ్రాక్షన్స్ తదితర అంశాలపై పిల్లలు నమూనాలను తయారు చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వయంగా పాఠశాల డైరెక్టర్లు న్యాయాధికారులుగా వ్యవహరించినందుకు, విద్యార్థులను ప్రోత్సహించినందుకు తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కబేళాలకు తరలిస్తున్న గోవులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

గోవులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

శింగనమల,డిసెంబర్ 23 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి గుత్తిరోడ్డు వద్ద మంగళవారం ఉదయం కబేళాలకు తరలిస్తున్న 9 గోవులను, రెండు దూడలను శింగనమల, గార్లదిన్నె పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలియజేశారు. కబేళాలకు తరలిస్తున్నట్లు విచార ణ లో తేలితే వారిపై కేసులు నమో దు చేస్తామని తెలియజేశారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే యామినిబాల

ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే యామినిబాల

శింగనమల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన మడకశిర శాసనసభ్యులు, టిటిడి పాలక మండలి సభ్యులు ఎం ఎస్.రాజుజను మంగళవారం అనంతపురంజిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శింగనమల మాజీ ఎమ్మెల్యే యామినిబాల మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు

జిల్లా మలేరియా అధికారి డా.ఓబులు

మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు

శింగనమల,

డిసెంబర్ 23 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా అంకిత భావంతో పని చేస్తున్నామని జిల్లా మలేరియా అధికారి డా.ఓబులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హెల్త్ క్లీనిక్ వద్ద పోలి యో చుక్కల కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ కె.మద్దయ్య, ఎంపిహెచ్ఎస్ శ్రీధర్ మూర్తి, రాఘవేంద్రరెడ్డి, ఎంఎల్‌హెచ్ పి దివ్యభారతి, తస్నీమ్‌సనం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యదాస్థితిలో కొనసాగుతాం.. వేరే పంచాయితీలో కలపొద్దు

తీర్మాణ ప్రతిని ఎంపిడిఓకు అందిస్తున్న స్థానిక ప్రజా ప్రతినిధులు

శింగనమల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి, ఆనందరావు పేట, అలంకరాయునిపేట, ఇరువెండుల గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామంలోని పెద్దలు తాము యదాస్థితిలోనే రాచేపల్లి పంచాయితీలోనే కొనసాగుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాచేపల్లి గ్రామ సచివాలయంలో ఎంపిడిఓ భాస్కర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ.. తాము మరో పంచాయితీకి మారే ప్రసక్తే లేదని ముక్తకంఠంతో పేర్కొంటూ తీర్మాణం చేసి ఎంపిడిఓకు ప్రతిని అందించారు. అనంతరం మండల పరిధిలోని కొరివిపల్లి పంచాయితీలో నిర్వ హించిన గ్రామ సభలో చీలేపల్లి, కొరివిపల్లి గ్రామస్తులు తాము యధా స్థితిలోనే ఉంటామని, మరో పంచాయితీకి మారే ఉద్దేశం తమకు లేదని తీర్మాణం చేసి ఎంపిడిఓ భాస్కర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాలల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగులకు దరఖాస్తుల ఆహ్వానం

- శింగనమల ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలిత

సిడిపిఓ చల్లా లలిత

శింగనమల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని శింగనమల ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలిత తెలిపారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రాజెక్టు పరిధిలో మూడు అంగన్‌వాడీ ఉద్యోగాలు, ఏడు హెల్పర్స్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అందులో అంగన్‌వాడీ వర్కర్ కోటంక-2 ఓసి, బొమ్మలాటపల్లి-2 ఓసి, కల్లూరు ఆర్ఎస్-1 ఎస్టీ, అంగన్‌వాడీ హెల్పర్లు బికెఎస్-1 బిసిఇ, శింగనమల-3 బిసిఎ, రోటరీ పురం-1 ఓసి, చిన్నజలాలపురం2 ఎస్సీ గ్రూప్3, కల్లూరు ఆర్ఎస్-1, ఇడబ్ల్యూఎస్ గుజ్జల సరసాదేవి నగర్ బిసిబి, చెన్నమరా యుని పల్లి ఎస్టీ, నేటినుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు అర్హులై ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు కులం, నివాసం, 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్, వికలాం గులైతే వికలాంగ ధృవీకరణ సర్టిఫికెట్లు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని, జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి ధృవీకరించి ఉండాలని స్పష్టం చేశారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు .

శ్రీకోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి

జిల్లా కాంగ్రెస్ నేతలు డిమాండ్ - బండ్లపల్లి లో వినూత్న నిరసన

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నార్పల, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)

జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును కొనసాగిం చాలని మాజీ ఎమ్మెల్యే శ్రీ కె.సుధాకర్ ,ఏఐసీసీ సభ్యులు శ్రీ కేటీ శ్రీధర్ , వినయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ మైనార్టీ సెల్ నేత శాలి దాదా గాంధీ , రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కొరివి వినయ్ కుమార్ ఎస్సీ సెల్ ఏఐసీసీ సెక్రటరీ నాయకులు పేర్కొన్నారు. మంగళవార అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అనంతపురం డిసిసి అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రెడ్డితో కలిసి గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు గాంధీ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఉపాధి చట్టాన్ని రద్దు చేస్తే గ్రామాల్లో కూలీలకు పని ఉండదు. ఆ కూలీలు తక్కువ కూలికే కార్పొరేట్లకు లభిస్తారని కేంద్ర ప్రభుత్వం చేసే కుట్రలను అందరూ తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం బిక్షగా కాకుండా ఉపాధి హక్కుగా లభించే విధంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మన ఆత్మగౌర వహక్కుగా పోరాటం చేసి నిలు పుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో స్థానికంగా పని కల్పించి వలసలు తగ్గించేందుకు, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం జాతీయ ఉపాధి హామీ చట్టం తెచ్చారని ఆ పథకాని ఉన్న గాంధీ పేరు తీసేసి గాంధీని మరోసారి బిజెపి హత్య చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని తీసేసి మళ్ళీ వెట్టి చాకిరి విధానాన్ని తేవాలని బిజెపి ఆలోచిస్తోందని దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం ప్రతి సంవత్సరం పని దినాలను తగ్గిస్తూ వస్తోందని విమర్శించారు. సొంత ఊర్లో పని హక్కు లేకుండా బిజెపి చేస్తోందని ఆరోపించారు .అదానీ అంబానీ వంటి కార్పోరేట్ల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు.

మినర్వా పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

రైతు వేషధారణలో చిన్నారులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న మినర్వా ఇంగ్లీష్ మీడియం హైస్కూ ల్‌లో మంగళవారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల వేషధారణలో అలరించి, ప్రేక్షకుల కనులను తిప్పుకోనివ్వలేదు. రైతుల గొప్పతనాన్ని, వారి కష్టాలను ప్రతిబింబించే పాటలు, నృత్యనాటికలు ఎంతో అద్భుతంగా ప్రదర్శి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల తెలుగు యువత అధ్యక్షుడిగా రాజశేఖర్ యాదవ్

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రాజశేఖర్ యాదవ్

నంబులపూలకుంట,

డిసెంబర్ 23 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండల తెలుగు యువత అధ్యక్షుడుగా పడమర నడి ంపల్లికి చెందిన రాజశేఖర్‌యాదవ్‌ను నియమించడంతో ఆయన మంగళ వారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజే స్తున్న అలాగే మన డైనమిక్ కదిరి లెజెండ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యో తి మన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నకి గజమాలతో సన్మానం చేయడం జరిగింది అలాగే నాకు సహకరించిన మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడుకి, అలాగే మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడుకి, అలాగే క్లస్టర్ ఇన్చార్జి దండే రవికి ప్రత్యేకంగా విజయ్ కుమార్ యాదవ్‌కు మా పంచాయతీ నాయ కులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, విజయకుమార్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, రత్నమయ్య, రామకృష్ణ, ప్రతాపరెడ్డి, పోమే నాయక్, శంకర్, వెంకటస్వామి, రెడ్డప్ప, సుధాకర్, రాజేష్ యాదవ్, ఆంజనేయులు, బయప్పయాదవ్, విజయ్, రితిన్, నాగరాజు పాల్గొన్నారు.

వంద విద్యాసంస్థలలో వేమన పద్యపోటీలు

ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

వేమన పద్యాల ద్వారా విద్యార్థులలో మానవీయ విలువలు, తెలుగు భాష విశిష్టతను పెంపొదించేందుకు వంద విద్యా సంస్థలలో వేమన పద్యపో టీలు నిర్వహిస్తున్నామని వేమన పౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరి నాథరెడ్డి పేర్కొన్నారు. జనవరి 19న వేమన జయంతి సందర్భ ంగా ఆయా ఎంపిక చేసిన విద్యా సంస్థలలో నిర్వహించాలని, ఆసక్తి ఉన్న విద్యాసంస్థలు 99639 17187 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ఆహ్వాన పత్రాలను వేమన పౌండేషన్ అధ్యక్షులు, మాజీవైస్ ఛాన్సలర్ ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. నేటి సమాజంలో వేమన పద్యం ఆవశ్యకత వెలకట్ట లేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేమన పౌండేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, ఫణిరాజు, కృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోకిరీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిది పెద్దన్న డిమాండ్

పెద్దన్న

కూడేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో పోకిరీలు వ్యవహ రిస్తున్న తీరును చూస్తుంటే ప్రజలు తమ ప్రాణాలను అరచేతులలో పెట్టుకొని ఎప్పు డు ఏం జరుగుతుందోనని తీవ్ర భయా ందోళనలకు గురవుతున్నారని రోజు రో జుకూ వారి ఆగడాలు మితిమీరిపోతు న్నాయని అటువంటి వారిపట్ల పోలీసులు కఠినచర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈరోజు ఏకంగా పోలీసులపైనే దాడులకు పాల్పడుతున్నారని విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న గుర్తు చేశారు. అటువంటి పోకిరిల పైన ఇప్పటినుంచైన పోలీసులు కఠినంగా వ్యవహరించాలని రాజకీయ కనుస న్నులలో కాకుండా పోలీసులు చట్టపరంగా వ్యవహరించాలని మరోమారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోకిరీలపై ప్రత్యేక పోలీసు నిఘా బృందాలు ఏర్పాటు చేసి వారి ఆగడాల్ని అరికట్టి ప్రజలు స్వేచ్ఛగా జీవించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

బోదన పట్ల దృష్టి కేంద్రీకరించాలి

- కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.రవీంద్రనాథ్

ఆర్జెడి రవీంద్రనాథ్‌ను ఆహ్వానం పలుకుతున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

బోధనతోపాటు పరిశోధన పట్ల దృష్టిని కేంద్రీకరించాలని కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచా లకులు డాక్టర్ జి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం అధ్యాపకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఉన్నత విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. నూతన విద్యా విధానం విద్యార్థుల పురోగతికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భిన్న అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను, హాస్టల్ మెస్‌హాల్‌ను సందర్శించారు. నిర్మాణ సంబంధించిన విషయాలను ఇంజనీర్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రిన్సిపల్ పద్మశ్రీని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలు త్వరగా పూర్తి అయ్యేలాగా చూడాలని సూచించారు. అనంతరం అధ్యాపక సంఘాల వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాచనపల్లి నూతన కార్యదర్శి సర్దార్ వలిని కలిసిన టిడిపి నాయకులు.

పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలికి శాలువా కప్పి సన్మానం చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,

డిసెంబర్ 23 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రా చానపల్లి పంచాయితీ ఇన్చార్జి కార్య దర్శిగా కురుకుంట గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్ వలిని, డిపిఓ, ఎంపీడీవో నియమించడంతో వారి ఆదేశాల మేరకు రాచా నపల్లి పంచాయతీ ఇంచార్జి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సర్దార్ వలిని స్థానిక టిడిపి నాయకులు మంగళవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాము అందజేసి, శాలువా కప్పి సన్మానం చేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బద్దెల మంజునాథ్, బిల్లా నాగరాజు, పుత్త ఎర్రిస్వామి, బుల్లెట్ రఫీ, వీరేష్, వెంకట రాముడు, వెంకట్, రాజా, దస్తగిరి, కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటకు రైతులు 4 జి గుళికలు వాడాలి

ఉత్తమ ఏడీఏలను సన్మానిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో మొక్కజొన్న పంట చేసిన రైతులు తప్పకుండా 4 జి గుళికలు వాడాలని ఏవో వెంకట కుమార్ తెలియజే శారు. మంగళవారం అనంత రూర ల్ మండలం ఆలమూరు, కట్టకిం దపల్లి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో మొక్కజొన్న పంట సాగులో యాజమాన్యం పద్ధతులపైన రైతులకు వివరించడం జరిగిందన్నారు . కాండం తోలుచు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున నివారణకు గాను 4జి గుళికలు సుడిలో వేయాలని రైతులకు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగ్యశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన అధికారులు.

ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్,

డిసెంబర్ 23 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామపంచాయతీ లో నివసించే ప్రజలందరూ తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి సహకరిం చి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెం కటనాయుడు, డిపి ఆర్ సి అధికారి ని సౌజన్య కోరారు.మంగళ వా రం రాచానపల్లి గ్రామంలో పం చాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయు డు,గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలితో కలసిఉదయాన్నే వెళ్లిపరి శీలి ంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడంజరుగు తుందన్నారు అనంత రం వారు చెత్త నుంచి సంపద శిక్షించే కేంద్రాన్ని పరిశీలించారు .ఈకార్యక్రమంలోపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందికి మెడికల్ క్యాంపు

గార్లదిన్నె, డిసెంబర్ 23,ప్రభాత వార్త: గార్లదిన్నె మండలంలో తహసీ ల్దార్ బి. ఈరమ్మ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ ఉద్యోగులకు మెడికల్ క్యాంపు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ వెంకటర మణ పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భ ంగా రెవెన్యూ సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు అందజేశారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో క్యాంపు విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

పెనకచర్ల, కేశవాపురం, కోటంకలలో స్వామిత్వ గ్రామసభలు

కేశవాపురం, కోటంకలలో స్వామిత్వ గ్రామసభ - 9(2) ఫారమ్‌ల పంపిణీ..

గార్లదిన్నె, డిసెంబర్ 23,ప్రభాతవార్త:

మంగళవారం గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల ,కేశవాపురం, కోటంక గ్రామాలలో స్వామిత్వ గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో సర్వే పూర్తి అయిన లబ్ధిదారులకు 9(2) ఫారమ్‌లను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గార్లదిన్నె మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపాల్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, 9(2) ఫారమ్‌కు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే ఫారం-19 ప్రకారం అభ్యర్థనలు సమర్పించాలని సూచించారు. వచ్చిన సమస్యలను ఏడు రోజుల్లోగా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ గ్రామసభలలో పెనకచర్ల, కేశవాపురం,కోటంక గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

చేనేత కులాల ఐక్యతను చాటుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కోరారు. అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి వర్యులు నారా లోకేష్ లను కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.నగరంలోని ఎమ్మెల్యే,ఎంపీలు, జిల్లా కలెక్టర్,అధికారులను కలిసి నేతన్న చేనేత విగ్రహానికి స్థలం చూపాలని,నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరడం జరుగుతుందని తెలిపారు. చేనేత కళాకారులకు పెన్షన్లు, ఉచిత విద్యుత్తు,నేతన్న భరోసా,మగ్గాలు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు, నివాస గృహాలను మంజూరు చేయించుకునేందుకు అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, తొగట వీర క్షత్రియ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు బండి శ్రీనివాసులు, బిజెపి పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్,దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సదాశివం, చేనేత కులాల వివాహ ఐక్యవేదిక కన్వీనర్ జొన్న నాగభూషణం, కుర్నిశాలి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్.మహాదేవ ప్రసాద్, అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు జింక సూర్యనారాయణ, స్వకులశాలి జిల్లా నాయకులు సీ.ఎస్. కృష్ణమోహన్, దేవాంగ సంఘం జిల్లా నాయకులు నిమ్మల సదాశివ,అంపాపతి వెంకట రోహిణి కుమార్,కుర్నిశాలి సంఘం జిల్లా నాయకులు రాజప్ప, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవరకొండ నరసింహులు,వగ్గా రాజశేఖర్, రిటైర్డ్ లెక్చరర్ సాయి ప్రసాద్, స్వకులశాలి జిల్లా సంఘం నాయకులు గోపీనాథ్,తాడూరు రామదాసు,బల్ల రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రబీ సీజను కు సరిపడా యూరియా అందుబాటులో ఉంది జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనంతపురము జిల్లాకి రబీ 202526 గాను, అన్ని పంటలకు అవసరమైన 27,232 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ చెప్పారు. అక్టోబర్ నెల 2025 సంవత్సరం నాటికి 3,610 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయి ఉన్నారు. అదేవిధంగా అక్టోబర్ 2025 డిసెంబర్ 2025 సంవత్సరం వరకు 13,321 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 20,480 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. అక్టోబర్ 2025 సంవత్సరము నుండి డిసెంబర్ 22వ తేదీ వరకు 12,085 మెట్రిక్ టన్నుల య

04ATP23_04ATP23.qxd 23-12-2025 PM 10:53 Page 1

నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

ఆరోగ్య భద్రతకై రూ.6.31 కోట్లు మంజూరు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 6.31 కోట్ల నిధులు మంజూరు చేసిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాకు ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో వైద్య ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో కూటమి ప్రభుత్వం ప్రజల మరింత దగ్గరగా ఆరోగ్య సదుపాయాల బలోపేతానికి అధిక నిధులు కేటాయించిందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలో ఆమగొండ పాల్యం, దిగువ చెరువుపల్లి ,రాచూవారి పల్లి ,వెంకట గారి పల్లిలో ఒక్కొక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు రూ.9.40 లక్షలు నిధులు మంజూరైనట్టు తెలిపారు.

అదేవిధంగా ఓడి చెరువు మం డలంలో అల్లాపల్లి, చింతమానిపల్లి, మామిళ్ళకుంట్లపల్లి ,తంగేడుగుంట పంచాయతీలకు ఒకొక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు రూ9.40 లక్షల చొప్పున,అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా వెంకటాపురం ,ఓడి చెరువు 2 ,కొండకమార్ల 1 గ్రామీణ వైద్య కేంద్రాలకు ఒక్కొక్క సెంటర్ కు రూ. 36 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా బుక్కపట్నం మండలంలో పా ముదుర్తి ప్రైమరీ హెల్త్, బుక్క పట్నం3 సె ంటర్ కు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ ద్వారా 55 లక్షలు, బుక్క పట్నం2 గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి 15వ ఆర్థిక నిధుల ద్వారా 36 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపా రు.అదేవిధంగా కొత్తచెరు వు మండలంలో బండ్లపల్లి పంచా యతీకి గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రానికి 36 లక్షలు, కొత్తచెరువు 1 గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 36 లక్షలు నిధులు మంజూరయ్యాయి. కే.లోచర్ల ,బండ్లపల్లి పంచాయతీకి ఒకొక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు రూ.9.40 లక్షలు నిధులు మంజూరయ్య అన్నా రు. నల్లమాడ మండలంలో దొన్నికోట2 ,నల్లమాడ2 ,వంకర కుంట ఒకొక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు రూ. 9.40 లక్షలు నిధులు మంజూరు అయి నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆమడగూరు మండలంలో తుమ్మల పంచాయతీకి ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాన్స్ ట్రక్చర్ మిషన్ ద్వారా రూ.55 లక్షలు, చికివారిపల్లి ,గందోడి వారి పల్లి,మహమ్మదా బాద్ పంచా యతీలకు ఒకొక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు రూ.9.40 లక్షలు నిధులు మం జూరు చేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

మాట్లాడు తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఏబిసిడి అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం డిసెంబర్ 23 ప్రభాతవార్త

సైబర్ నేర పరిశోధన, చేదనలో అత్యంత సాహసం ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో ఏబిసిడి అవార్డు అందుకున్న రాయదుర్గం పోలీసులను ఎమ్మె ల్యే కాలవ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. రాయదుర్గం ఆర్ అండ్ బి అతి థిగృహంలో మంగళవారం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పోలీస్ అధికా రులు, వారి సిబ్బందికి శాలువాలు కప్పి మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సైబర్ బాధితులు విపరీతంగా పెరిగి పోతున్నారన్నారు.

నేరాల నివారణ విషయంలో పోలీసులు ఎప్పటి కప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలందరిని అప్రమత్తం చేస్తూనే నున్నా... కొత్తకొత్త సైబర్ నేరాలు వెలుగు చూస్తూనే ఉన్నాయన్నారు. ఓ సీనియర్ ఐపి ఎస్ అధికారి సహితం సైబర్ నెరగాళ్ల ఉచ్చులో పడి తుపాకితో కాల్చు కొని ఆత్మహత్యా యత్నం చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. చాలా మంది పెద్ద పెద్ద వాళ్ళు డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాల బారిన పడుతు న్నారన్నారు. కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, సిని మా వాళ్లు డిజిటల్ అరెస్టులకు బాధితులుగా మారుతున్నారన్నారు. చదు వుకున్న వాళ్ళు, టెక్కీలు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కూడా సైబర్ నేరాల బాధితులుగా మారిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి సందర్భంలో కనేకల్ పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాన్ని ఛేదిం చటానికి జిల్లా ఎస్పీ జగదీష్ నేతృత్వంలో నియమించిన బృందానికి రాష్ట్ర స్థాయి ఏబిసిడి అవార్డు అం దడం అభినందనీయమన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు రాయ దుర్గం డిఎస్పీ, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్ల మొత్తం టీంగా ఏర్పడి దేశంలోనే అత్యంత మారుమూలన ఉండే నేపాల్ సరిహద్దు ప్రాం తమైన ఉత్తరాఖండ్లో 20, 25 రోజులు గడిపారన్నారు. ఒక కానిస్టేబుల్ నేరుగా ఫైబర్ నేరగాళ్ల ముఠాలోచేరి 17, 18 రోజులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో వాళ్ల తోనే ఉంటూ వాళ్ల మోడ్ ఆఫ్ ఆపరేషన్ తెలుసు కొన్నారన్నారు. ఆఖ రకు ఈ బృందం ఎంతో సాహసోపేతంగా ఈ కేసును చేదించిందన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో 19 మందికి రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అందులో పాల్గొన్న డీఎస్పీ, రాయదుర్గం ఇన్స్పె క్టర్., సబ్ ఇన్స్పెక్టర్లు, ముఖ్యంగా కానిస్టేబులకు అభినందనలు తెలి యజేశారు. సైబర్ నేరంలో రికవరీ సాధించి రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చుకో వడం చాలా సంతోషక రమన్నారు. ఓ ప్రజా ప్రతిని ధిగా రాయ దుర్గం ప్రజ ల పక్షాన మన స్ఫూర్తిగా వీళ్ళందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. సంక్లిష్టమైన కేసును చేదించి రాష్ట్రస్థాయి అవార్డు పొందడం మన రాయ దుర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. డిఎస్పీ రవి బాబు, రాయదుర్గం రూరల్ సిఐ వెంకట రమణ, అర్బన్ సిఐ జయనాయక్, కణేకల్ ఎస్సై నాగమధులతో పాటు వారీ సిబ్బంది ఎమ్మెల్యేచే సన్మానం అందుకున్నారు.

వ్యవసాయంలో ఉన్న ఆత్మసంతృప్తి మరే రంగంలో లేదు

- రైతు దినోత్సవం రోజున వ్యవసాయ క్షేత్రంలో పరిటాల సునీత - కూలీలతో మమేకం.. వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే - వివిధ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

రామగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వ్యవసాయంలో ఉన్న సంతృప్తి మరే రంగంలోనూ లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భ ంగా వెంకటా పురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఉదయం 7గం టలకే చలిలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అప్పుడే పనుల్లోకి వస్తున్న వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలుకరించారు. వారితో మమేకమై వివిధ రకాల పంటల సాగును పరిశీలించారు. వేరుశనగ, పచ్చిమిర్చి, చీనీ, టమోటా, వంకాయ, సొరకాయ, ముల్లంగి, బంతి పూ ల సాగును, దిగుబడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు, కోట్ల మంది ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అన్నారు. రైతుల సంక్షేమం, హక్కుల కోసం పాటుపడిన భారతదేశ 5వ ప్రధానమంత్రి భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొం దిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబరు 23న జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నా మన్నారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయం అంటే ఎంత కష్టంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి చోట రైతులు ఓ వైపు ప్రకృతికి మరోవైపు కష్ట, నష్టాలకు ఎదురొడ్డి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వీరికి కూటమి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, విత్తన రాయితీలు అందిస్తున్నట్లు చెప్పారు. మొదటి నుంచి తమది వ్యవసాయ కుటుంబం అని రాజకీయాల్లోకి రాకముందు ప్రతి రోజు పొలాల్లో సమయం గడిపేవారమని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయంలో ఉన్న ఆనందం మరెందులో లేదన్నారు. ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న ప్రతి రైతుకు ఆమె రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మల్బరీ సాగుతో లక్షల్లో ఆదాయం

పుట్టపర్తి నియోజవర్గం లో రోడ్లు నిర్మాణానికి రూ.33.83 కోట్లు .. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు..ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మల్బరీ సాగుతో కేవలం 23 రోజుల్లో లక్ష రూపాయిగా రైతుకు ఆదాయం లభిస్తుందని అలాంటి పంటల వైపు రైతులు దృష్టి సారించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక కూటమి పార్టీల నాయకులు మండల కన్వీనర్ మల్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ ,యశోద రాయుడు , లావణ్య,బాలు, వెంకటరాముడు తదితరులు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమనీ, ప్రతి రైతు వాణిజ్య పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో అధిక లాభాన్ని పొందాలని కోరారు.అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అంది ంచే బాధ్యతను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తీసుకోవా లని కోరారు. పీఎం సూర్య ఘర్ తో విద్యుత్ ఆదా పొందాలన్నారు. గత నవం బర్ మాసంలో జరిగిన సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకల సంద ర్భంగా రహదారుల అభివృద్ధి కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీ ణాభి వృద్ధి శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికీ తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి పుట్టపర్తి నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూ.33 .83 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్,రెవిన్యూ ,త్రాగునీరు ,వీధిలైట్లు ,పారిశుధ్యం ,ఉపాధి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సిద్ధరాంపురంలో స్మశాన వాటిక మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బుక్కపట్నం మం డలానికి సుమారు రూ.10 కోట్లపైగా నూతన రోడ్లు మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మండల ప్రజల తరుపున బుక్కపట్నం ఎంపిపి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి, సర్పంచులు ,ఎంపీటీసీలు ,తహసిల్దార్ నరసి ంహులు ఎంపీడీవో శ్రీనివాసులు , ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు యశోద రాయుడు , శ్రీనివాసులు ,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అధికారులను కించపరుస్తారా : వైసిపి కౌన్సిలర్ల పై కమిషనర్ ఆగ్రహం

హిందూపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఏ పార్టీకి చెందిన కౌన్సిలర్లు లేదా కార్యకర్తలు మున్సిపల్ కార్యాల యంలో పనుల కోసం వస్తే నిబద్ధతతో నిష్పాక్షికంగా పనిచేస్తూ సౌమ్యులుగా పేరొందిన హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం తెప్పించారు. వివరాలు ఇలా ఉన్నా యి. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా 14వ అంశంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూములకు ఇటీవల నిర్వహి ంచిన వేలం పాటలకు ఆమోదం చర్చకు వచ్చింది.

షాపుల కేటాయింపులో మున్సిపాలిటీ ఆదాయం తగ్గిందని పేర్కొంటూ ఈ అంశాన్ని వ్యతిరేకిస్తూ డీసెంట్ నోటీసును మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ కు అందజేశారు. వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, విపక్ష నేత అసిఫ్, కౌన్సిలర్లు జయప్ప, రామచంద్ర, రోషన్ అలీ తదితరులు ఈ లేఖ అందించారు. డీసెంట్ నోటీసు లో మున్సిపల్ అధికారులు, నాయకులతో కుమ్మక్కై చాలా నీచానికి దిగజా రారని రాశారు. దీన్ని చదివిన కమిషనర్ తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకే షాపు కేటాయిం పులు జరిగాయని వివ రించారు. కించపరి చేలా డీసెంట్లో రాసిన ందున తనతో సహా మునిసిపల్ ఉద్యోగు లం తా కౌన్సిల్లో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తామని కమి షనర్ స్పష్టం చేశారు. దీనిపై చైర్మన్ రమేష్ కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్ష సభ్యులు హుందాగా వ్యవహరిం చాలని హితవు చెప్పారు. తమ సరిగా మేటర్ ను చదవకుండా డీసెంట్ నోటీసులో సంతకం చేసామని, కావు న కించపరిచే వ్యాఖ్యలను తొలగించాలని వైసీ పీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇలా చేసినందుకు విచారం వ్యక్తం చేస్తున్నామని వైస్ చైర్మన్ బలరాం రెడ్డి అన్నారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కమిషనర్ మల్లికార్జున

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ బీజేపీ నాయకులు

కూడేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సుగాలి సుజితబాయికి మంగళవారం ఉరవకొండ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సుజితబాయి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు, పయ్యావుల శ్రీనివాసులకు, అలాగే బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటిమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టి మోర్చా జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధిపై కలెక్టర్ కలిసిన జర్నలిస్టులు

- కలెక్టర్ సానుకూల స్పందన.. విచారణ అధికారుల నియామకం - పూర్తిస్థాయి ప్రక్షాళన జరిగే వరకూ ప్రెస్ క్లబ్ సీజ్ - 9 మంది సభ్యులతో అడ్ హక్ కమిటీ ఏర్పాటు

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రెస్క్లబ్ అభివృద్ధి, జర్నలి స్టుల సంక్షేమానికి తగిన చర్య లు తీసుకోవాలని కోరుతూ జిల్లా జర్నలిస్టులు సమష్టిగా మంగళ వారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ను కలెక్టరేట్లోని ఆయ న చాంబర్లో కలిసి విన్న విం చారు. అనేక సంవత్స రాలుగా ప్రెస్క్లబ్ పురోగతి కుంటు పడిందని, కొందరు వ్యక్తుల ప్రమేయంతో అభివృ ద్ధికి నోచుకోవడం లేదని, ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ నిర్వహణ, కార్యకలా పాలు సక్రమంగా నిర్వహించు కునేందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ క్రమంలో ప్రెస్క్లబ్కు చట్టబద్ధమైన, హేతుబద్ధతతో కూడిన కార్యనిర్వా హక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ క్రమంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనంత పురం అర్బన్ మండల అధికారి మోహన్, డిసిఓ అరుణకుమారిలను విచారణ అధికారులుగా నియమిం చారు. వెనువెంటనే తహసిల్దార్, డిసిఓలు స్థానిక జిల్లా ప్రెస్క్లబ్కు చేరుకుని విచారణ చేపట్టారు. జిల్లా ప్రెస్ క్లబ్ సీజ్ ప్రస్తుతం జిల్లా ప్రెస్ క్లబ్ నిర్వహణ, కార్యకలాపాలు, ప్రెస్ క్లబ్ అభివృద్ధి తదితర అంశాలపై విచారణ అధికారులు జర్నలిస్టుల అభిప్రాయాలను సేకరి ంచారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నిర్వహణకు చట్టబద్ధమైన, సక్రమ నిర్వహణకు తగిన నియమ నిబంధనలు ఏర్పరిచి, పూర్తిస్థా యిలో ప్రక్షాళన గావించి, కార్యనిర్వాహక వర్గాన్ని నియమించుకునేంత వరకూ ప్రెస్ క్లబ్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అనం తరం ప్రెస్ క్లబ్ను విచారణ అధికా రులు తమ స్వాధీనంలోకి తీసుకు న్నారు. డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, సిఐ యాదవ్ సమక్షంలో విచారణ అధికారులు పంచనామా నిర్వహి ంచి అన్ని గదులకు, ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారానికి సీళ్లు వేసి సీజ్ చేశారు.

జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అడ్ హక్ కమిటీ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ కలిసినానంతరం ప్రెస్ క్లబ్ ప్రక్షాళన అభివృద్ధి జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకాబోయే చర్యల్లో భాగంగా విచారణ అధికారులకు తగిన సహాయ సహ కారాలు అందించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సీనియర్ జ ర్నలిస్టులతో కూడిన సభ్యులతో ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీ ఏర్పాట యిం ది. ఈ కమిటీలో పయ్యావుల ప్రవీణ్, రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, కేపి. కుమార్, రేపటి రామాంజనేయులు, షఫీ ఉల్లా, అక్బర్, నాగేంద్ర నాథ్ రెడ్డి, హనుమంతరెడ్డి, చంద్రశేఖర్లను జర్నలిస్టులు ఏకాభిప్రాయంతో నియమించుకున్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం : జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తరఫున హాజరైన తహసిల్దార్ మోహన్, డిసిఓ అరుణకుమారి పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా ఉంటున్న జర్నలిస్టులకు చట్టబద్ధమైన విధివిధానాలతో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సక్రమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలుంటుందని, ఈ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీ వెంటే ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

అనంతపురం ప్రెస్క్లబ్ కార్యాలయాన్ని సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

9 మంది జర్నలిస్టులతో అడహక్ కమిటీ ఏర్పాటు అయిన దృశ్యం

జిల్లా కలెక్టర్ ఆనంద్కు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టు సంఘాల నేతలు, జర్నలిస్టులు

వారంలో 2 రోజులు 'కరెంటోళ్ల జనం బాట'

యాడికి(తాడిపత్రి), డిసెంబరు 23, ప్రభాతవార్త :

మెరుగైన సరఫరా, విద్యుత్తు శాఖ పరంగా ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్తు శాఖ 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి సంబం ధించిన ప్రచార పత్రాలను మంగళవారం రాయలచెరువులోని విద్యుత్తు కార్యాలయం వద్ద ఏఈ విజయుడు తమ సిబ్బందితో కలసి ఆవిష్కరించారు. అనంతరం రాయలచెరువు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దపేటలో సమస్యల పరిశీలనకు వెళ్లారు.ఈ సందర్భంగా ఏఈ విజయుడు మాట్లాడుతూ మంగళ, శుక్రవారాల్లో వారంలో రెండు రోజుల వంతున ఒక సబ్స్టేషన్ పరిధిలోని ఓ గ్రామాన్ని ఎంచుకొని తనతో సహా అందరూ ఆ గ్రామానికి వెళతామని, 11కేవీ, ఎల్టీ, వ్యవసాయ సర్వీసుల్లో వేలాడుతున్న తీగలను గుర్తించడం, వాలిన, శిథిలమైన స్తంభాలను గుర్తించడం, వినియోగదారులతో మాట్లాడి ఇంకా ఏమైనా సమస్యలున్నాయోమో తెలుసు కోవడం వంటి చర్యలు చేపడ తామని తెలిపారు. గుర్తించిన సమస్యలను ప్రత్యేక యాప్లో నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోతామని, తక్షణం పరిష్కరించాల్సి నవి కూడా పొందుపరుస్తామని ఆ యన చెప్పాను. ఈ కార్యక్ర మంలో విద్యుత్తు సిబ్బంది వెంకటనారాయణ, బాషా, నాగార్జున, విశ్వనాథ్, అన్సర్, రవికుమార్రెడ్డి, కేశవ తదిత రులు పాల్గొన్నారు.

ఏఈ విజయుడు ఆధ్వర్యంలో ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న సిబ్బంది

గ్రామ పాలన బలోపేతమే "ప్రశాసన్ గావ్ కీ ఓర్" లక్ష్యం

- జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:

గ్రామ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేయడం, ప్రభు త్వ పరిపాలనను ప్రజల దరిదాపుల్లోకి తీసుకువెళ్లడమే ఖిప్రశాసన్ గావ్ కీ ఓర్ఖి కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తెలిపారు.మంగళ వారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో ఖిప్రశాసన్ గావ్ కీ ఓర్ఖి పై జిల్లా స్థాయి వర్క్ షాప్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల సమర్థవంతమైన అమలు, ప్రజలకు వేగవంతమైన సేవల అందజేత, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనపై అధికారు లకు అవగాహన కల్పించినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హతగల లబ్ధిదారుడికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. ఈ వర్క్ షాప్లో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారా యణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, అన్ని శాఖ ల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, వివిధ లైన్ డిపార్ట్మెంట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.శిల్ప గురు అవార్డు గ్రహీత డి. శివమ్మను సత్కరి ంచిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ భారతీయ ప్రాచీన సంప్రదాయ కళ అయిన తోలుబొమ్మల తయారీ కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం శ్రీసత్యసాయి జిల్లాకు గర్వకారణ మని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అన్నారు.శ్రీ సత్య సాయి జిల్లా ధర్మ వరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల తయారీ కళాకారిణి డి.శివమ్మ డిసెంబర్ 9న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ శిల్పగురు అవార్డును అందు కున్న విషయం తెలిసిందే. తోలుబొ మ్మల తయారీలో ఖి శ్రీకృష్ణ చరితఖి మరియు ఖి విశ్వరూప హనుమాన్ఖి అంశాలతో చేసిన కళాఖం డాలకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు డి. శివమ్మ ఎంపికయ్యారు. ఈ అవార్డుతో పాటు ఆమెకు రూ.3.50 లక్షల నగదు, మెడల్ మరియు ధ్రువీ కరణ పత్రాన్ని రాష్ట్రపతి చేతుల మీదు గా అందజేశారు.మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ను అవార్డు గ్రహీత డి. శివమ్మ మర్యాదపూర్వకంగా కలుసుకు న్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను శాలువతో ఘనంగా సత్కరించి అభిన ందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తోలుబొవ మ్మల వంట